నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జోగులాంబ గద్వాల

శుక్రవారం 17 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 17, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు PAGES : 12




సుల్తానాపురంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా, చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

# అన్ని సమస్యలూ పరిష్కరిస్తాం

- విజయుడిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- అలంపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్సీ చల్లా
- గులాబీ గుబాళింపు ఖాయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

12

పవిత్రమైన ఓటును వృథా చేయకుండా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తమ విలువ పెంచుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అలంపూర్ మండలంలో ఇంటింటి ప్రచారం అనంతరం రోడ్ షోలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన మీ అభిమాన బిడ్డ, స్థానికుడు, మనందరికీ సుపరిచితుడు విజయుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని, ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని, ఆర్డీఎస్ డీ-40 చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని కోరారు. – అలంపూర్, నవంబర్ 16

గట్టు మండలంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న ప్రజలు(ఫైల్)



# ప్రచారానికి పదును



కేటీదొడ్డి మండలంలోని పాగుంట ఆలయం ఆవరణలో సమరశంఖం పూరించి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల (ఫైల్)

- పక్కా ప్రణాళికతో గులాబీ పార్టీ అడుగులు
- సంక్షేమ పథకాలతో గడపగడపకూ శ్రేణులు
- పల్లె, పట్నంలో నిత్యం ప్రచారంతో ముప్పేట దాడి
- కృష్ణమోహన్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు
- బీఆర్ఎస్‌కు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- కాంగ్రెస్, బీజేపీకి ముచ్చెమటలు

కారు ప్రచారంలో దూసుకెళ్తున్నది. గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ప్రచారానికి పదునుపెట్టారు. దీంతో నిత్యం పల్లె, పట్నంలోని వాడవాడలో వాలుతూ క్యాంపెయిన్ జోరు పెంచారు. గడప గడపకూ వెళ్లి మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆదరించాలని అభ్యర్థిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రగతి పనులను వివరించడంతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు గులాబీ శ్రేణులు తెలియజేస్తున్నాయి. మరో వైపు ఎమ్మెల్యే సతీమణి జ్యోతి, కుమారుడు సాయిసాకేత్‌రెడ్డి తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. జనాలు నీరాజనం పలుకుతున్నారు. దీంతో పలు గ్రామాలు, తండాలు బండ్లకే జై కొడుతున్నాయి. మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేస్తూ పత్రాలను అందజేస్తున్నారు. దీంతో కారుకు మరింత బలం చేకూరింది. ఇలా గులాబీ శ్రేణుల ముప్పేట ప్రచారంతో దాడికి తెగబడుతుంటే కాంగ్రెస్, బీజేపీకి ముచ్చెమటలు పడుతున్నాయి. – గద్వాల, నవంబర్ 16



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి, చిత్రంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

# పక్కాగా ధాన్యం కొనుగోళ్లు

- రైతులకు ఇబ్బందులు తలెత్తనీయొద్దు
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- సకాలంలో డబ్బులు జమ చేయాలి
- గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలి
- జోగులాంబ ద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి

12

# డ్రైరన్‌కు సిద్ధం చేయాలి

- నీటి పారుదల శాఖ సీఈ హమీద్‌ఖాన్
- ఏదుల పంప్‌హౌస్ పనులపై సమీక్ష



9

ఏదుల రిజర్వాయర్ వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు

# పీటలపై ఆగిన పెండ్లి

9

- తాళికట్టే ముందు నో చెప్పిన పెండ్లికూతురు

# వైభవంగా శేషవాహనసేవ

9

- కొనసాగుతున్న కురుమూర్తి జాతర

# కారెక్కిన కమలం నేతలు

- పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటాం
- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- గులాబీ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ హైమావతమ్మ

వివరాలు 12లో..